క్లుప్తంగా

రేపు మాకుల వేంకటేశ్వరస్వామి కల్యాణం



మరిపెడ: మరిపెడ శివారులో వెలసిన మాకుల శ్రీవేంకటేశ్వరస్వామి, అలువేలు మంగా, పద్మావతి, గోదా సమేత కల్యాణం 6వ తేదీ గురువారం ఘనంగా నిర్వహించనున్నారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలు చైత్రశుద్ధ ఏకాదశి రోజున ప్రారంభమై చైత్ర శుద్ధ పౌర్ణమి రోజున అత్యంత వైభవంగా జరుగనుంది. అదే రోజు నుంచి ఆలయం శివారులో మహాజాతర ప్రారంభం అవుతుంది. ప్రతి ఏడాది భక్తులు ఎడ్ల ప్రదర్శన అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలతో పాటు సూర్యాపేట, నల్లగొండ, ఖమ్మం ఇతర తెలుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు హాజరవుతారు.

భయపడకుండా పరీక్షలు రాయాలి



గూడూరు: పదో తరగతి పరీక్షలు ఎలాంటి భయం లేకుండా రాయాలని డీటీడీఓ ఎర్రయ్య అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులతో పరీక్షల విధానం, రాయడంపై అడిగి తెల్సుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ధారావత్ రాములు, ఏహెచ్‌ఎస్ వెల్ఫేర్ ఆఫీసర్ ఏ. వీరయ్య, ఉపాధ్యాయులు దేవేందర్, మల్లయ్య, తిరుపతి పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి



నెహ్రూసెంటర్: కేంద్ర ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయాలని మార్చి 25వ తేదీన ప్రారంభమైన సీపీఐ ప్రజాపోరుయాత్ర సందర్భంగా ఈనెల 5వ (నేడు) తేదీన వరంగల్‌లో నిర్వహించే భారీ బహిరంగసభకు వేలాదిగా తరలించి విజయవంతం చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకన్న, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం



తొర్రూరు రూరల్: మండలంలోని వెంకటాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శీలం లింగన్నగౌడ్, హెచ్‌ఎం స్వాతి, ఎస్‌ఎంసీ చైర్మన్ కవిత, వైస్ చైర్మన్ శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీఎంకు సమ్మె నోటీస్ అందజేత



మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వం వీఓఏల సమస్యలు పరిష్కరించాలని వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి అన్నారు. ఏపీఎం తిలక్‌కి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈనెల 3వ తేదీ నుంచి 16వ తేదీ వరకు సమ్మె చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పవన్, లలిత, శోభ, నారాయణసింగ్, రమేష్, అరుణ, శైలజ, దివ్య పాల్గొన్నారు.

బయ్యారంలో..

బయ్యారం: తమ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 17 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు మంగళవారం వీఓఏలు బయ్యారం ఏపీఎంకు సమ్మె నోటీస్ అందజేశారు. పలు డిమాండ్లతో సమ్మె చేయనున్నట్లు నోటీస్‌లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వీఓఏలు వసంత, స్రవంతి, లక్ష్మి, ఉపేంద్ర, సర స్వతి, సుజాత, మంజుల, శ్రీదేవి, కుమారి, సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండో రోజు హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 156 మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మయ్య తెలిపారు.

ఆడబిడ్డలకు అండగా కేసీఆర్ పాలన

గూడూరు: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంతోపాటు ఆడబిడ్డలకు అండగా సాగుతుందని ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి కేసీఆర్ పాలన అధికారంలోకి వస్తుందని, అర్హులందరికీ అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

కేసముద్రం: సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ ఘటనలో మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన అమరాజ్ ప్రశాంత్ అనే యువకుడు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈమేరకు స్వప్నలోక్ ఘటనలో బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి అందజేసిన రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను, మంగళవారం మహబూబాబాద్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మృతుడి తల్లిదండ్రులు ఉపేంద్ర, జనార్దన్‌లకు అందజేశారు.

ఆడబిడ్డలకు పెళ్లి కానుక కల్యాణలక్ష్మి



గూడూరు: చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

గార్ల: ఆడబిడ్డల పెళ్లికి కానుకగా సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తూ ఆడబిడ్డలకు మేనమామగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మంగళవారం స్థానిక రైతువేదిక భవనంలో 61 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి పథకం చెక్కులను ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. కల్యాణలక్ష్మి పథకం ద్వారా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆడబిడ్డలు ఎప్పటికీ రుణపడి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీపీ శివాజీచౌహాన్ పాల్గొన్నారు.



బయ్యారం: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

బయ్యారం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 23 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మంగళవారం ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ, జెడ్పీ చైర్‌పర్సన్ బిందు పంపిణీ చేశారు. బయ్యారంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నూతనంగా నిర్మించిన 108 వాహన భవనంను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఎంపీపీ మౌనిక, వైస్ ఎంపీపీ గణేష్, ఎంపీడీఓ చలపతిరావు, సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మధుకర్‌రెడ్డి, సత్యనారాయణ, సర్పంచ్‌లు కోటమ్మ, జగన్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

‘విద్యార్థుల జీవితాలతో చెలగాటం’

మహబూబాబాద్ అర్బన్: పదో తరగతి ప్రశ్నాపత్రం లీక్‌పై సమగ్ర విచారణ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు దేవేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సతీష్, ప్రశాంత్, నవీన్, హరికృష్ణ, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి

కేసముద్రం: పదో తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటనలపై విచారణ జరిపించి నిందితులను శిక్షించాలని ఏఐఎస్‌ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఎస్.అశోక్ స్టాలిన్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

కురవి: పదో తరగతి పరీక్ష పత్రాల లీకేజీపై సమగ్ర విచారణ చేపట్టాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు బానోత్ దేవేందర్ మంగళవారం తెలిపాడు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

కురవి: మండలంలోని అయ్యగారిపల్లి గ్రామంలో నేడు(బుధవారం) జరగబోయే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ సూచించారు. మంగళవారం అయ్యగారిపల్లి గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్లను ఆయన పరిశీలించి నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ ముండ్ల రమేష్, కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, నాయకులు పిచ్చిరెడ్డి, రవినాయక్, తదితరులు పాల్గొన్నారు.



నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లిలో తన స్వగృహంలో నియోజకవర్గంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

మహబూబాబాద్ రూరల్: ధరిత్రి పరిరక్షణ ఎవరి బాధ్యత అని, మూడో ప్రపంచ యుద్ధం వస్తే అది నీటి కోసమే అని కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ డైరెక్టర్ ఎస్.సాయిభాస్కరరెడ్డి అన్నారు. మహబూబాబాద్ మండలంలోని ఆమనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమిపై పారగా ఉన్న నేలను పరిరక్షించవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. కార్యక్రమంలో సైంటిస్ట్ సి.ఉమామహేశ్వర్ రెడ్డి, ఆఫీసర్ ఆర్.వెంకటేష్, హెచ్‌ఎం సిద్దోజు కవిత, ఉపాధ్యాయులు జనార్దన్, రమేష్, బాలాజీ పాల్గొన్నారు.

గూడూరు: ప్రతీ ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు బాధ్యతగా పాటుపడాలని కౌన్సిలర్ ఫర్ గ్రీన్ రెవెల్యూషన్ శాస్త్రవేత్త ఉమామహేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్‌లో మంగళవారం యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా నేల, పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రోగ్రామ్ ఆర్గనైజర్ శివ, ఉపాధ్యాయులు స్వామి, రమదేవి, భారతి పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న సాయిభాస్కరరెడ్డి

వ్యవసాయ మార్కెట్‌కు సెలవులు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కు మూడు రోజులు సెలవులు ప్రకటించామని ఏఎంసీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్ మంగళవారం తెలిపారు. ఈ నెల 5వ తేదీ బుధవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి, 7న గుడ్ ఫ్రైడే, 8, 9 తేదీల్లో శనివారం, ఆదివారం వారాంతపు సెలవుల సందర్భంగా మార్కెట్ యార్డు బంద్ అని తెలిపారు. మళ్లీ మార్కెట్ 10వ తేదీ సోమవారం ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.

గొర్రెలు పంపిణీ చేయాలి

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, రెండో విడత గొర్రెలను వెంటనే పంపిణీ చేయాలని గొల్లకురుమల ఐక్య పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు మంద రవి డిమాండ్ చేశారు. మంగళవారం సంఘం సమావేశంలో మాట్లాడారు. అనంతరం మార్కెట్ డైరెక్టర్‌గా నియామకమైన యాదగిరిని సన్మానించారు. ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న, వేల్పుల వెంకన్న, మల్లయ్య పాల్గొన్నారు.

న్యాయం జరిగేలా చూడాలి

మరిపెడ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం పరీక్షలు కూడా సక్రమగా నిర్వహించలేక పోతుందని బీజేపీ మండల అధ్యక్షుడు బింగి రమేష్ మంగళవారం అన్నారు. పదో తరగతి పేపర్ల లీకేజీ విషయంలో న్యాయ నిపుణులతో చర్చించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన కోరారు.

క్రైం కార్నర్..

చికిత్స పొందుతున్న వృద్ధురాలి మృతి

నెల్లికుదురు: చికిత్సపొందుతూ ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై కె.క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో దాసరి చంద్రమ్మ(65) కడుపు నొప్పి బాధ తట్టుకోలేక ఈనెల 3న పురుగుల మందు తాగింది. చికిత్స అందిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు పెద్ద కుమారుడు దాసరి ఎల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

గుండె పోటుతో మహిళ మృతి

దంతాలపల్లి: మండలంలోని దొనకొండ గ్రామానికి చెందిన బుధారపు పూలమ్మ (55) మంగళవారం ఉదయం కాళ్లకృత్యాలు తీర్చుకునేందుకు బాత్రూంకు వెళ్లగా అక్కడే గుండెనొప్పితో పడిపోంది. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందింది.

కారును ఢీకొట్టిన వ్యక్తిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: ఆగి ఉన్న కారును ఢీకొట్టిన కొప్పుల రామకృష్ణ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామని టౌన్ సీఐ వై.సతీష్ మంగళవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం .. జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయం ఎదుట స్పీడ్ బ్రేకర్ వద్ద ఆగి ఉన్న కారును ఢీకొన్న సంఘటనలో అతడిపై కేసు నమోదు చేశామన్నారు.

నలుగురి రిమాండ్

మహబూబాబాద్ రూరల్: బీఆర్‌ఎస్ యువజన విభాగం పట్టణ ప్రధాన కార్యదర్శి బోగ రవిచంద్రపై హత్యాయత్నం కేసులో అతడి భార్య శ్రావణి, అత్త రమ, బామ్మర్ది ప్రశాంత్, పుష్ప (శ్రావణి అమ్మమ్మ)ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని మహబూబాబాద్ టౌన్ సీఐ వై.సతీష్ మంగళవారం తెలిపారు.

40 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

కేసముద్రం: హైదరాబాద్ నుంచి అక్రమంగా తరలిస్తున్న 40క్వింటాళ్ల నల్లబెల్లాన్ని గూడూరు ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టుకున్న ఘటన కేసముద్రంలోని పెనుగొండ గ్రామ సమీపంలో మంగళవారం జరిగింది. ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం.. కొమ్ముగుడెం గ్రామానికి చెందిన భుక్యా బాష్‌సింగ్, నల్ల గొండ జిల్లా ఎర్రగండ్లపల్లెకు చెందిన అంజయ్య, హైదరాబాద్‌కు చెందిన వ్యాన్ డ్రైవర్ ఎండీ.సుల్తాన్, క్లీనర్ ఎండీ.మున్నీర్ 40క్వింటాళ్ల బెల్లం, నాలుగు బస్తాల పటిక, 50 లీటర్ల నాటుసారాను కొమ్ముగూడెంకు తరలిస్తున్న సమాచారం అందింది. ఈ మేరకు పెనుగొండ సమీపంలో వ్యాన్‌ను పట్టుకుని, నల్లబెల్లం, పటిక, నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. వ్యాన్‌ను సీజ్ చేసి, ఆ నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈమేరకు కొమ్ముగుడెంలో 400లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జయశ్రీ, హెడ్‌కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుళ్లు సుధాకర్, వెంకన్న, నరేష్, యుగేందర్, దేవేందర్ పాల్గొన్నారు.

పరిశుద్ధమైన పల్లెలుగా తీర్చిదిద్దాలి



మాట్లాడుతున్న ఎంపీపీ అరుణ

మరిపెడ రూరల్: పరిశుద్ధమైన, ఆరోగ్యవంతమైన పల్లెలుగా వందశాతం తీర్చిదిద్దాలని ఎంపీపీ గుగులోతు అరుణ, తేజావత్ శారద అన్నారు. మరిపెడ మండలం గిరిపురం గ్రామ రైతువేదికలో స్వచ్ఛ భారత్ మిషన్ ఫేస్–2 పై మూడు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం ప్రారంభించారు. ఓడీఎఫ్ సుస్థిరత తడి, పొడి చెత్త, వ్యర్థనీరు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా స్వచ్ఛభారత్ కన్సల్టెంట్ శ్రావణ్, ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ కమ్యూనికేషన్ రవికుమార్ వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీపీఓ, మరిపెడ ఎంపీడీఓ కేలోతు ధన్‌సింగ్, మండల ప్రత్యేక అధికారి సుధాకర్, ఎంపీఓలు పాల్గొన్నారు.

లేఅవుట్ ప్రకారం గ్రీన్‌ల్యాండ్ కేటాయించాలి

మహబూబాబాద్: లేఅవుట్ నిబంధనల ప్రకారం రియల్ ఎస్టేట్ వ్యాపారులు గ్రీన్ ల్యాండ్ కేటాయించాలని, కాని కొంత మంది పనికి రాని స్థలాలను గ్రీన్‌ల్యాండ్‌గా చూపిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు అజయ్ సారథిరెడ్డి, చిట్యాల జనార్దన్, సూర్నపు సోమయ్యతోపాటు పలువురు కౌన్సిలర్లు, అధికారులు మున్సిపల్ పరిధిలోని ప్రమోద్ హోమ్స్ వెంచర్‌లోని, ఈదులపూసపల్లి రోడ్డులోని వెంచర్‌లో గల గ్రీన్‌ల్యాండ్‌ను సందర్శించి మ్యాప్ ప్రకారం పరిశీలించారు. ఆక్రమణకు గురైనా గ్రీన్‌ల్యాండ్‌లను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకన్న , వేణుమాదవ్, హరిసింగ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్‌ల్యాండ్ స్థలం పరిశీలిస్తున్న చైర్మన్

పీసా తీర్మానంపై నెలకొన్న వివాదం



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్

బయ్యారం: మండలంలోని నామాలపాడు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పీసా గ్రామసభలో ఇటుకబట్టీలు, పెంకు ఫ్యాక్టరీలకు అనుగుణంగా చేసిన తీర్మానంపై వివాదం నెలకొంది. గిరిజన చట్టాలు అమలులో ఉన్న ప్రాంతంలో గిరిజనేతరులు ఇటుకబట్టీలు, పెంకుఫ్యాక్టరీలు నిర్వహించవద్దని కొందరు గిరిజనులు ఇటీవల అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో పీసా చట్టం ప్రకారం తీర్మానం చేయాలని అధికారులు కమిటీకి నోటీసులు ఇచ్చారు. నోటీసుల ప్రకారం పీసా చట్టం కార్యదర్శి గ్రామంలో గ్రామసభను నిర్వహించగా ఎవరైనా ఇటుకబట్టీలు, పెంకుఫ్యాక్టరీలు నిర్వహించుకోవచ్చని తీర్మానం చేశారు. దీంతో సర్పంచ్ కిరణ్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయటం ద్వారా వివాదం నెలకొంది. ఈ తీర్మానంపై పంచాయతీ పరిధిలోని గిరిజనులు రెండువర్గాలుగా విడిపోవటంతో స్థానికంగా ఆందోళనను కలిగిస్తుంది.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

పెద్దవంగర: చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్య రక్షణ లభిస్తోందని నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్ అన్నారు. లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సీఈఓ లత ఆధ్వర్యంలో నాబార్డ్ సాకారంతో మండల కేంద్రంలోని రైతువేదికలో చిరుధాన్యాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్యం చైర్మన్ శంకర్, సైంటిస్ట్ స్వరూప, సీసీ సుధాకర్, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో ప్రయోజనం

డోర్నకల్: బాలింతలు, గర్భిణులు, చంటి పిల్లలకు చిరుధాన్యాలతో ప్రయోజనం చేకూరుతుందని అమ్మపాలెం సర్పంచ్ ధరంసోత్ రాంబాయి తెలిపారు. మండలంలోని అమ్మపాలెం అంగన్‌వాడీ కేంద్రాలలో మంగళవారం శిశు మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నీరజారాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉమారాణి, పద్మ, చిలకమ్మ, లలిత పాల్గొన్నారు.



పెద్దవంగర: చిరుధాన్యాల వంటకాల తయారీపై అవగాహన కల్పిస్తున్న లత

నేడు దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

గూడూరు: మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నేడు దివ్యాంగు లకు నర్సంపేట ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఉచిత బస్ పాస్ మేళా ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ విజయ మాధురి, బస్‌పాస్ కోఆర్డినేటర్ దేవేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు జరుగు ఈ బస్‌పాస్ మేళాకు హాజరయ్యే దివ్యాంగులు సదరన్ క్యాంప్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ జిరాక్స్‌లు, ఒక పాస్ ఫొటోతోపాటు రూ.50 తీసుకొని రావాలని తెలిపారు. దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సంక్షిప్త సమాచారం

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



తొర్రూరు: మహిళలు వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకోవాలని జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, నాబార్డు ఏజీఎంఎల్ చంద్రశేఖర్ అన్నారు. నాబార్డు ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో బ్యాంగిల్ డిజైన్ మేకింగ్‌పై శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో సాయి స్వచ్ఛంద సంస్థ సీఈఓ వెంకన్న, డీసీసీబీ, యూనియన్ బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.


6నుంచి ఎంసెట్ శిక్షణ తరగతులు

మహబూబాబాద్ అర్బన్: మైనార్టీ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు ఈనెల 6నుంచి 45రోజులపాటు ఎంసెట్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ మహ్మద్ ఇమాముద్దీన్ అన్నారు. కళాశాలలో మంగళవారం విద్యార్థులకు ఎంసెట్ బుక్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్, సతీష్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

‘మెనూ అమలు చేయడం లేదు’

గార్ల: గార్లలోని గోపాలపురం ప్రాథమిక పాఠశాలలో మెనూ ప్రకారం పిల్లలకు భోజనం వడ్డించడం లేదని బీఎస్పీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న ఆరోపించారు. మంగళవారం గోపాలపురం ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి విద్యార్థుల మధ్యాహ్న భోజనం పరిశీలించారు.

ఉగాది పురస్కారం అందజేత



డోర్నకల్: మండలంలోని రాయిగూడెంకు చెందిన జాతీయ మిమిక్రీ కళాకారుడు జుజ్జూరి వెంకటేశ్వర్లు ఇటీవల విజయవాడలో ఉగాది పురస్కారం అందుకున్నాడు.

సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలి

తొర్రూరు: ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ రేగూరి వెంకన్న అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ టీచర్స్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీచర్స్ అధ్యక్షుడు యాకయ్య, జోన్ చైర్మన్ ప్రతాపని వెంకటేశ్వర్లు, చార్టర్ అధ్యక్షుడు సూరం ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విభజన హామీలు నెరవేర్చాలి

కురవి: కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కురవి సీపీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ప్రజాపోరు పాదయాత్ర ముగింపు సందర్భంగా హన్మకొండలో బుధవారం జరగబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కర్నం రాజన్న, నాయకులు శ్రీనివాస్, రమేష్, కొలగాని శ్రీనివాస్, గిరి, తదితరులు పాల్గొన్నారు.

జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

నెహ్రూసెంటర్: మహనీయుల జయంతి ఉత్సవాలను వాడవాడల ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోత్ కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ నేలలో మహనీయుల జయంతి ఉత్సవాలపై అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జాతీయ కార్యదర్శి పీరయ్య, కేవీపీఎస్ రాంమ్మూర్తి, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్, నాయకులు పాల్గొన్నారు.

చేయూత

డోర్నకల్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన నున్నా కృష్ణయ్య, పద్మ దంపతులు బిక్షమయ్య కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులతోపాటు నగదు సహాయం అందజేశారు. ఉయ్యాలవాడకు చెందిన బిక్షమయ్య గుండెపోటుతో మృతి చెందగా అతడి కుమారుడు ఉపేందర్ సంవత్సరం క్రితం మృతి చెందాడు.

ఆదివాసీ చట్టాల అమలుకు నిలదీయండి

కొత్తగూడ: ఆదివాసీ చట్టాల అమలు కోసం రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసం వచ్చే నాయకులను నిలదీయాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసమావేశంలో నాయకులు రవి, యాదగిరి, రాజు పాల్గొన్నారు.

తిరుపతి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్/నెల్లికుదురు: తిరుమల తిరుపతి బ్రహ్మోత్సవాలకు మానుకోటకు చెందిన యువకవి కానుకుర్తి సాయికిరణ్, నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన కళాకారుడు బొమ్మిడి వినోద్‌రెడ్డికి ఆహ్వానం అందింది. ఈనెల 9, 10న తిరుపతిలో ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల్లో వారు పాల్గొననున్నారు.

చలివేంద్రం ప్రారంభం

తొర్రూరు రూరల్: మండలంలోని చెర్లపాలెం గ్రామంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ సట్ల నాగలక్ష్మి మంగళవారం ప్రారంభించారు. ఎంపీటీసీ కిరణ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు శారద, రామచంద్రు, భూలక్ష్మి, కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీఓ రవీంద్రరావు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ సర్పంచ్ సారయ్య, ఎంపీటీసీ క్రిష్ణమూర్తి, కార్యదర్శి రంజిత్ పాల్గొన్నారు.

రక్తనమూనాల సేకరణ

కురవి: మండల కేంద్రంలోని పలు కాలనీల్లో సోమవారం రాత్రి బలపాల, కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ఫైలేరియా వ్యాధి క్రిమిని ముందుగానే గుర్తించేందుకు ప్రజల నుంచి రక్త పరీక్షలను నిర్వహించారు. డీఎంఓ సుధీర్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దంతాలపల్లి: బోదవాపు వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా బోదవ్యాపు ప్రోగ్రాం అధికారి సుధీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో నక్తనమూనా పరీక్షలను చేసినట్లు తెలిపాడు.

రోడ్డుపై పడిన చెట్ల తొలగింపు



దంతాలపల్లి: మండల కేంద్రం నుంచి సూర్యాపేట వెళ్లే ప్రధాన రహదారిపై మంగళవారం సాయంత్రం ఈదురు గాలులకు చెట్లు విరిగి రోడ్డుపై పడ్డాయి. సమాచారం అందుకున్న ఎస్సై కూచిపుడి జగదీష్ సిబ్బందితో చెట్లను తొలగించాడు.

‘కంటి వెలుగు’ శిబిరం ప్రారంభం

గార్ల: మండలంలోని బాలాజీతండాలో కంటి వెలుగును సర్పంచ్ ఆర్.శంకర్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అవినాష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మోద్గులగూడెంలో..

కురవి: మండలంలోని మోద్గులగూడెం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కంటి వెలుగు శిబిరంలో సీరోలు ఎస్సై నరేష్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో కురవి పీహెచ్‌సీ వైద్యులు, ఆశకార్యకర్తలు, ఏఎస్‌ఎంలు, తదితరుల పాల్గొన్నారు.



గార్ల: ప్రారంభిస్తున్న సర్పంచ్ శంకర్